కామెడీ కథ

ఈ ప్రపంచంలో మనిషికో రకం పిచ్చి. అలాగే ఎవరి పిచ్చి వారికానందం కూడా మరి! అంటే తమ పిచ్చి వలన కలిగే ఆనందం మూలాన తమనెవరైనా ''నీకిదేం పిచ్చో య్'' అంటే లాగి లెంపకాయ కొడతారు వీళ్ళు.

ఆ కోవలోకే వస్తాడు చవటారావు. తనకి కథల పిచ్చని ఎవరైనా అంటే కాల రుచ్చుకుంటాడు. తనది కళాసేవ అంటాడు. కథలు చదివే పిచ్చైతే ఫరవాలేదు. బోల్డన్ని పుస్తకాలు కుప్పలు తెప్పలుగా కొని చదవొచ్చు. కానీ, చవటారావుకి తనొక రచయిత అవ్వాలని మహా పిచ్చి. ''చూడు నాయనా! కథలు రాయడమంటే కాకరకాయలు కొనడం కాదు. అదొక దురదలాంటిది. గోకినకొద్దీ పెరుగుతుందే కానీ తగ్గదు. నీకెందుకీ రాకుడు, పీకుడు వ్యవహారం'' అని శ్రేయోభిలాషులు హితవు చెప్పినా అతని చెవికెక్కలేదు.

కథలు రాయాలనే తపన సన్నిపాత జ్వరంలా పట్టిపీడిస్తుంటే ఇహ ఉండబట్టలేక కలం చేతబూని దీనంగా చూసే కాగితాల మీద నిర్దాక్షిణ్యంగా ఏదేదో బరికేయడం మొదలుపెట్టాడు. అలా బరికేసిన కాగితాలన్నీ కట్టలు కట్టి ఏ వారపత్రిక్కో పంపిస్తుంటాడు.

ఇహ అప్పట్నించి తన కథ పత్రికల్లో ఎప్పుడొస్తుందా అని ఎదురుచూపులు...

తన కథ తిరిగొచ్చినట్టు కలొచ్చి ఏ అర్ధరాత్రో లేచి గావుకేకలు పెడుతుంటాడు మర్నాడు నిజంగానే తిరిగొచ్చిన కథను చూసి గుండెలు బాదుకుంటాడు. ఇంత జరిగినా అతనిలోని కథల బేతాళుడు నిద్రపోడు.


కొన్నిసార్లు చవటారావు రాసిన కథల తాలూకు పేపర్లు గాలికెగిరి అటూ ఇటూ పోతుంటాయి. అతని భార్య గోవర్ధని అలా ఎగిరొచ్చిన కాయితాల్ని వంటింట్లో పొయ్యి వెలిగించుకోడానికో లేకపోతే ఇల్లూడ్చిన చెత్తంతా ఆ కాయితాల్లోకెత్తి పక్కవాళ్ళ పెరట్లోకి విసిరేయడానికో ఉపయోగిస్తుంది. ఒక్కోసారి ఇంట్లో ఉల్లిపాయ అయిపోతే అతడి కథల్లో కొన్ని కట్టలు తీసుకెళ్ళి ఉల్లిపాయలు కొంటుంటుంది.

కానీ అదెంత...మహా సముద్రంలో చెంబెడు నీళ్ళంత! అతడి కథాసముద్రంలో ఎన్ని కాయితాలు మిస్సయినా కథాగమనంలో తేడా కనిపెట్టడం దేవుడి తరం కూడా కాదు ఎందుకంటే చవటారావు రాసిన కథలో ఒక పేజీకీ మరొక పేజీకీ, ఒక సంఘటనకీ, ఇంకొక సంఘటనకీ అసలు ఒక లైనుకీ, మరొక లైనుకీ ఏమీ సంబంధం ఉండదు.

అలాటి తత్తర బిత్తర కథలు చదవడానికి ఎవరైనా సాహసిస్తే పచ్చగడ్డి దొరికిన బర్రెలాగా మహదానందపడిపోతాడు చవటారావు. అతని సంగతి తెలిసినవారెవరూ అలాటి సాహసానికి పూనుకోరు. ఆరోజు శ్రోత ఎవరూ దొరక్కపోవడంతో కనీసం తన భార్య గోవర్ధనికైనా తన కథ వినిపించాలని డిసైడ్ వేసుకున్నాడు చవటారావు.

''ఇవాళ నా కథ వినడానికి ఎవరూ ముందుకు రావట్లేదు. కనీసం నీవైనా వినవా గోవర్ధనీ'' అని దీనంగా మొరపెట్టుకున్నాడు.

అసలే మైదాపిండితో రవ్వలడ్లు ఎలా చెయ్యాలా అని సతమతమవుతున్న గోవర్ధని



మధ్యలో ఈ ఇంటరప్షన్‌కి మండిపడింది.

''చూడండి...పతివ్రతగా మీ కాళ్ళు కడిగి ఆ నీళ్ళు నెత్తిన జల్లుకోవడమే నా విధి. అయినా పురాణాల్లో పతివ్రతలెపుడూ భర్త రాసిన కథలకి శ్రోతలైనట్టు నే చదవలేదు'' కరాఖండిగా చెప్పింది.

చేసేదిలేక బిక్కమొహం వేసుకుని వరండాలో నిల్చున్న చవటారావుకి అసలింతకీ తన కథకి టైటిల్ లేదనే సంగతి జ్ఞాపకమొచ్చింది. ఉల్లిలేని పకోడీలాగా, ఈకల్లేని కోడిలాగా టైటిల్ లేకుండా కథేంటి అనుకున్నాడు. అలా టైటిల్ గురించి ఆలోచిస్తున్న తరుణంలో...

''అమ్మా...కాస్త అన్నముంటే పెట్టమ్మా'' అన్న బిచ్చగాడి కేక చెవిలో అమృతపు జల్లు కురిసింది.

ఓహ్...వెరైటీ టైటిల్. పేదవాడి గుండెల్లోంచి తన్నుకొచ్చిన సహజమైన టైటిల్. ఎలాగైనా ఈ బిచ్చగాణ్ణి ఆపాలి. ప్రయత్నిస్తే ఇలాటివే ఇంకొన్ని రాబట్టొచ్చు అనుకున్నాడు. అంతేకాదు. ఆరోజుకిక బిచ్చగాడే తన శ్రోత. పనిలోపని వీడికే కథ వినిపించేస్తే పోలా...ఇలాటి దిక్కూమొక్కూ లేనివాళ్ళైతేనే నయం, ఒకవేళ తన కథకి తట్టుకోలేక ఏమైనా అయితే వాళ్ళతరపున ఎవరూ రారు అనుకున్నాడు.

అప్పటికే ఇహ ఈ ఇంట్లో తనకేమీ దొరకదని నిరాశగా వెనుదిరిగి పోతున్నాడు బిచ్చగాడు.

''ఏయ్...ఆగాగు...ఆగు బాబు'' వెళ్ళిపోతున్న బిచ్చగాడిని చప్పట్లు కొట్టి పిలిచాడు చవటారావు.

ఈ పూటకింత ముద్ద దొరకబోతోందని ఆశగా వచ్చాడతను.

''ఇంతకీ నిన్నెందుకు పిలిచానో తెలుసా?'' ఉపోద్ఘాతంలా అన్నాడు చవటారావు.

''ఎవ్వరైనా నన్నెందుకు పిలుస్తారు బాబు...కాసింత చద్దికూడెట్టడానికేగా!''

''ఛ..ఛ ..చద్దికూడేంటీ, వందరూపాయలిస్తా హోటల్లో భోంచేద్దూగాని!''

బిచ్చగాడు నమ్మలేనట్టు చూశాడు.

''ఊరికే కాదులే. నాకు పనికొచ్చే టైటిల్స్ ఏమైనా చెప్తావేమోనని''

''నేనేం చెప్తాబాబూ...మీ లాటి గొప్పోరికి చెప్పే తెలివి మాకాడేటుంటాది?''

''మాణిక్యాలెప్పుడూ మట్టిలోనే ఉంటాయయ్యా ...ఏరుకునే తెలివి తేటలుండాలి గాని...''

బిచ్చగాడు ఒక్కసారి బుర్రగోక్కున్నాడు ''ఇంతకీ తవరికి నేనేం చెప్పాలి బాబూ''

''ఏం లేదు. నువ్వు ఇంటింటికీ వెళ్ళి అడుక్కుంటావు కదా! ఏవేం డైలాగ్స్‌తో అడుక్కుంటావో చెప్పుచాలు''

''ఇంతకీ ఇయ్యన్నీ తమకెందుకు బాబూ! కొంపదీసి నా డైలాగులన్నీ వాడుకుని తమరూ అడుక్కుందామనా?'' అనుమానంగా అన్నాడు బిచ్చగాడు.

''ఛ..ఛ..అదేంకాదులే. నా కథలో వాడుకోడానికేమైనా పనికొస్తాయేమోనని...జస్ట్ వెరైటీ కోసం''

''ఎప్పుడూ ఒకే డైలాగుతో అడుక్కుంటే ఎలా కుదురుద్ది బాబూ! ఎల్లె ప్లేసునిబట్టి మాటమారుస్తాను. ఇళ్ళకాడైతే అన్నమడుక్కుంటా. బస్టాండ్

కాడైతే సిల్లరడుక్కుంటా...( నే గుడికాడైతే కొబ్బరిసిప్ప లడుక్కుంటా...''

''కొబ్బరి చిప్పలతో ఆకలి ( ర్తుందా?'' ఆశ్చ ర్యంగా అన్నాడు చవటారావు.


''ఓటల్లో అమ్మేస్తా బాబూ సిప్ప కర్థరూపా యిస్తారు'' అన్నాడు బిచ్చగాడు మాత్రం తెలీదా అన్నట్టు మొహం పెట్టి.

''వెరీగుడ్...ఏదో అనుక న్నాగానీ నీకూ బతికే తెలివి తేటలున్నాయి సుమ !''

''బాబూ! మరినా వందరూ ాయలు...'' గుర్తుచేశాడు బిచ్చగాడు.

''అలాగలాగే... ముందు న కథవినద్దూ...'' అసలు సంగతి బైట పెట్టాడు చవ టారావు.

అప్పుడే బస్టాండు లో టీవీ సీరి యల్ చూసి వస్తున్న బిచ్చగాడు మళ్లీ ఏదో కథ వినా లనేసరికి బాణం తగి లిన పక్షిలా విలవి ల్లాడాడు చవటా రావు వంక అను



మానంగా చూస్తూ.

''తవరు టీవీలో రాస్తు న్నారా బాబూ'' అన్నాడు.

''అబ్బే నే రాసిన కథలు ఇ ంతవరకూ ఎవరూ అచ్చేసుకోలా...ఏ టీవీలోనూ ప్రసారం కాలా'' అన్నాడు చవటారావు రచయి లు తమ కథతో పాటు పంపే హామీపత్రంలోలా .

''అయితే చెప్పండి''. అ న్నాడు బిచ్చగాడు గొంతుక్కూర్చుంటూ.

కొంత కథ వినేసరికి..వి ంటున్న బిచ్చగాడు పురుగుల మందు తాగినవాడ ా కిందపడి గిల గిలా కొట్టుకోవడం మొదల పెట్టాడు. బలవం తాన లేచి కూర్చొని నీర ంగా అన్నాడు. ''బాబూ...ఒక్కసారి ఆపండి. '

''ఏ..'' అన్నట్టు చూశాడ చవటారావు.

చిటికెన వేలు చూపించాడు బిచ్చగాడు.

''ఆ వంకపెట్టి పారిపోదామనుకున్నావా? నా క వింటేగాని కదల్నివ్వను'' మొం గా అన్నాడు చవటారావు.

''కొన్నివిష యాల్లో పట్టూవి డుపూ ఉండాలి బాబూ! మీరలా మొండికేస్తే తర్వాత మీరే బాధప డాలి.

అయినా నే తిరిగి రానని భయమైతే ఒకపని చేద్దాం. ఇదిగో బాబూ నా గోనెగుడ్డ, స్పేరు గోచీగుడ్డ.. మీకాడెడుతున్నా. ఈటి కోసమైనా తిరిగొస్తా. నన్నొదిలి పుణ్యం కట్టు సామీ...'' ఇవన్నీ పోయినా, వందరూపా యిల పోయినా ఫరవాలేదు ఇక్కడ్నుంచి బైటప డితే ాలు మనసులో అనుకుంటూ అన్నాడు బిచ్చ గాడు.

చవటారావు ఆలోచనలో పడ్డాడు.

''ఏటి సామీ...ఇంకా ఆలోచిస్తున్నారు? తవరి కాడకింక రానేమోననా బాబూ...ఈ గోనెగుడ్డ, గోచీ విలువ తవరికన్నా మాకు బాగా తెలుస్తాది బాబూ...ఈ దేశంలో ఇయి కూడా లేనోళ్లు ఎంతోమంది ఉన్నారు బాబూ...ఇయ్యుండబట్టే అల్లకన్నా నేకాస్త బెటరు పొజిషన్లో వున్నా

బాబూ...పోనీ ఈటి కోసం కాకపోయినా తవ రిచ్చే వందకైనా తిరిగి రాకపోతానా బాబూ...''

బిచ్చగాడు ఇంత నమ్మకంగా చెప్పాక ''సరే త్వరగా రావాలి మరి'' అన్నాడు చవటారావు.

అంతే..

బోన్లోంచి తప్పించుకున్న ఎలుకలా బిచ్చ గాడు పరిగెత్తి పారిపొయ్యాడు.

రచయితగా తననెవరూ గుర్తిం చకపోయేసరికి చవటారావు తీవ్రమైన డిప్రెషన్‌కి లోనై మతి స్థిమితం కోల్పోయాడు.

ఇదంతా చూస్తు న్న గోవర్ధనికి దుఃఖం ముంచుకొచ్చింది. వెంటనే చవటారావుని మెంటల్ డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళింది.

''డాక్టర్..మీరే నా భర్తని కాపాడాలి'' అన్నది ఏడుస్తూ.

''డోంట్‌వర్రీ తల్లీ! మేమున్నదే అందుకే... కానీ మీవారికి పిచ్చి తగ్గాలంటే ముందు అదెందు కొచ్చిందో కనుక్కోవాలి కదా!'' ఇంకేదో మాట్లా డుతున్న డాక్టర్, చవటారావు చంకలో ఉన్న గోనె గుడ్డ చూసి ఆగిపొయ్యాడు.

''అదేమిటి'' అన్నాడు గోవర్ధని వైపు తిరు గుతూ. గోవర్ధని జరిగిందంతా పూసగుచ్చినట్టు చెప్పింది.

అంతా విన్న డాక్టరు ''ఈ రకం పిచ్చికి మందు ల్లేవుకానీ మార్గముంది. మరి నేను చెప్పినట్టు చేస్తా వామ్మా!'' అనడిగాడు.

''తప్పకుండా...ఏం చెయ్యాలో చెప్పండి

**ఆదుర్తి బాల**

డాక్టర్''

''ముందు మీవారి రచనలన్నీ ఆ సీరియల్‌కి పంపండి. రచయితగా మీవారికి గుర్తింపు వస్తుంది. దాంతో పిచ్చి కుదిరిపోతుంది.''

''కానీ డాక్టర్.. ఇలాటి తల, తోక లేని కథలని వాళ్ళు మాత్రం ఎందుకు సెలక్ట్ చేసుకుంటారు?''

''ఎందుకు చేసుకోరు? ప్రేక్షకుల అంతం చూసేదాకా ఒదిలేటట్టులేని కొన్ని సీరియల్స్ చూడట్లేదా మీరు? అంతకన్నా చెడిసిపోయిందా మీవారి రచన?''

డాక్టరు ఫీజు చెల్లించి, చవటారావు రాసిన కథలన్నీ బస్తాకెత్తి టీవీ వారికి పంపింది గోవర్ధని.

ఇది జరిగిన కొన్నాళ్ళకి చవటారావు రాసిన కథ సీరియల్‌గా ప్రసారమవడం మొదలెట్టింది. టీవీ స్క్రీన్ మీద తన పేరు చూసుకున్న చవటారావుకి పిచ్చికుదిరి ఆనందంతో వెర్రికేకలెట్టాడు. అంత సంతోషాన్ని పట్టలేని అతడి గుండె నొప్పొచ్చింది. గోవర్ధనికి మళ్లీ దుఃఖమొచ్చింది. ఛీ.. పతివ్రతలకెపుడూ కష్టాలే అనుకుంటూ చవటారావుని హాస్పిటల్‌లో చేర్పింది.

''లాభంలేదమ్మా ఆపరేషన్ చేయాల్సిందే'' చవటారావు గుండెని గట్టిగా నొక్కి చూస్తూ ఆనందంగా అన్నాడు పెద్ద డాక్టర్ గోవర్ధనితో. వెంటనే తుప్పు పట్టిన కత్తులన్నిటికీ పదును పెట్టించాడు.

హాస్పిటల్‌లో స్ట్రెచర్స్ లేని కారణంగా చవటారావుని చంకనేసుకుని ముందర పెద్ద డాక్టరు నడవగా వెనకాలే పిల్లడాక్టర్లు, నర్సమ్మలూ కత్తులూ, సుత్తులూ తీసుకుని ఆపరేషన్ థియేటర్‌లోకి నడిచారు.

''నేకూడా లోపలే ఉంటా'' అంది గోవర్ధని.

''తప్పమ్మా... నువ్వెంత పతివ్రతవైతే మాత్రం ఆపరేషన్ జరిగేటప్పుడు అలా లోపల కూర్చోకూడదు. కావాలంటే ఈ గుమ్మం దగ్గరుండు. ఆపరేషన్ అవగానే కాయో పండో చెప్తాను'' అన్నాడు పెద్ద డాక్టరు.

''సరే మీ ప్రయత్నాల్లో మీరుండండి. నా భర్తని ఎలా కాపాడుకోవాలో నాకు బాగా తెలుసు'' అంటూ ఆపరేషన్ థియేటర్ గుమ్మంలోనే బైఠాయించింది గోవర్ధని.

హాస్పిటల్ 'యమద్వార్' అవునో కాదో ఒకసారి వెరిఫై చేసుకుని ఆపరేషన్ థియేటర్‌లో నరకయాతన పడుతున్న చవటారావు ప్రాణాల కోసం వచ్చాడు యమధర్మరాజు.

లోపలికి పోబోతూ గుమ్మంలోనే బైఠాయించిన గోవర్ధనిని చూసి గతుక్కుమన్నాడు. 'ఈవిడెవరో పతివ్రతలా ఉంది. అసలే ఇదివరకూ సతీసావిత్రి విషయంలో తను పప్పులో కాలేశాడు. ఈసారి అలా జరగడానికి వీల్లేదు' మనసులోనే అనుకున్నాడు.

''ఓహో... యమధర్మరాజుగారా... ఇలా వచ్చారేం స్వామీ'' యముణ్ణి చూస్తూనే డౌటొచ్చి అడిగింది గోవర్ధని.

''చవటారావు అనే ప్రాణి కోసం తల్లీ''

''అయ్యయ్యో... ఆయనే నా భర్త... స్వామీ''

''అయినా తప్పదు తల్లీ... నేటితో మీ ఆయనకి ఆయుష్షు మూడింది. పూర్వానుభవం దృష్ట్యా నేనిప్పుడు ఎవరికీ వరాలివ్వట్లేదు. పతిభిక్ష పెట్టమని నువ్వడిగినా ఏమీ లాభం లేదు'' ఖచ్చితంగా అన్నాడు యముడు.

గోవర్ధని కాసేపాలోచించింది.

''అలాగే కానీండి స్వామీ.. పోనీ నా సందేహమైనా తీరుస్తారా?'' దీనంగా అంది.

''సందేహమే కదా... అడుగు సాధ్వీ...''

''మరేంలేదు సమస్త జీవకోటి ప్రాణాలు తీసేది మీరేకదా...''

''ఔను'' అన్నాడు యముడు గర్వంగా.

''అయితే ఎన్నెక్కువ ప్రాణాలు తీస్తే తమకంత క్రెడిట్టు ఔనా? కాదా?''

ఔను కదా మరి! అసలింతకీ ఈ ప్రశ్నలెందుకడుగుతోందో అనుకున్నాడు యమధర్మరాజు.

''అయితే వినండి. నా భర్త ఒక్కడు బతికాడంటే తన సీరియల్స్‌తో వందలకొద్దీ ప్రేక్షకుల్ని చావగొడ్తాడు. అప్పుడు వారి ప్రాణాలన్నీ మీకు అప్పనంగా దొరుకుతాయి. అలాకాదు నా భర్త ఒక్కడి ప్రాణమే కావాలనుకుంటే వందలాది ప్రేక్షకులు బతికిపోతారు. యుక్తాయుక్త విచక్షణ కల వారు కనుక ఎవరు బతికితే బాగుంటుందో ఆలోచించుకోండి.''

యముడు కాసేపాలోచించి ''నీ భర్త ఒక్కడు బతికితేనే నాకు లాభం కానీ ఈ లోకంలో ఎవరూ చిరాయువులుగా ఉండరాదు. ఇవాళ కాకపోతే రేపైనా నీ భర్త చనిపోవాల్సిన వాడేకదా'' అన్నాడు.

''కాదని నేనన్నానా స్వామీ. కానీ చిన్న రిక్వెస్టు... ప్రస్తుతం మావారి సీరియల్ టీవీలో వస్తోంది. అది అవగానే ఆయన ప్రాణాలు తీసుకెళ్ళచ్చు'' అంది గోవర్ధని.

''ఇంకా నయం.. పతి ప్రాణమే కావాలని నా ప్రాణం తియ్యలేదు'' మనసులోనే అనుకుంటూ ''అలాగే తల్లీ'' అంటూ వెనుతిరిగి పోయాడు యముడు. యముడటు వెళ్ళగానే...

ఇక్కడ ...''ఆపరేషన్ పండయిందోచ్'' అంటూ బైటకొచ్చారు పెద్ద డాక్టరు అండ్ బృందం.

''నాకు తెలుసు'' అంటూ ఆపరేషన్ థియేటర్లో కూర్చొని దిక్కులు చూస్తున్న చవటారావుని సమీపించింది గోవర్ధని. వెడుతూనే జరిగిందంతా చెప్పి చివరగా తన టీవీ సీరియల్ అవగానే యముడొచ్చి తీసుకెడతానన్న సంగతి కూడా చెప్పింది.

అంతా విన్న చవటారావు బిగ్గరగా నవ్వుతూ ''ఐతే నాకిక ప్రాణగండమే లేదన్నమాట'' అన్నాడు.

అర్థం చేసుకున్న గోవర్ధని కూడా పడీపడీ నవ్వింది.

''పాపం వెర్రి యముడికి మీ సీరియల్ అవడమంటూ ఉండదని తెలీదు. ఎన్నేళ్ళయినా ఆ ధారావాహిక అలా సాగిపోతూనే ఉంటుంది. పాపం పూర్ ఫెలో...'' అంది గోవర్ధని గట్టిగా.

ఆకాశమార్గాన వెడుతున్న యమధర్మరాజు ఈ మోడ్రన్ పతివ్రత మాటలు విని కళ్ళు తేలేశాడు. ★

